# రైతుల్ని వేధిస్తే తాటతీస్తా

(మొదటిపేజీ తరువాయి)

వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల్ని వేధిస్తే ఎంతటి వారైనా సహించమన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తోందన్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా అధికారులు, ఉద్యోగులు లంచం అడిగితే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. లేదంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా విధులు నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు. ఎవరైనా లంచం డిమాండు చేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాగా బాధితుడు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన 15నిమిషాల వ్యవధిలోనే సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్దకు వెళ్లి స్వయంగా విచారణ చేసిన శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని పలువురు అభినందించారు. ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలంటూ కొనియాడారు. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీతో ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ ఆకస్మిక తనిఖీలు ఇలాగే కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం కేసునమోదు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం కమ్మపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తుండగా అతనిని అరెస్టు చేసినట్లు పెద్దపంజాణి ఎస్ఐ ధనుంజయ రెడ్డి తెలిపారు. కమ్మపాలెం గ్రామంలో కాపురం ఉండే రాజగోపాల్ కుమారుడు మణికంఠ తన ఇంటి ముందు బుధవారం మధ్యాహం కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అతని వద్ద నుండి 20 ఒరిజినల్ చాయిస్ 90 ఎంఎల్ టెట్రా పాకెట్లను స్వాదీనము చేసుకొని అతని పై పెద్దపంజాణి పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 50/2025గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీనివాస మైన్ అక్రమాలపై విచారణ జరిపించండి :ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు మండలం చెన్నూరు రెవెన్యూలోని శ్రీనివాస మైన్ అక్రమాలపై విచారణ జరిపించాలని ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ సబ్ కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాను కలసిన ఎమ్మెల్సీ ఇతర వైసిపి నాయకులు మైన్‌లో జరుగుతున్న అక్రమాలను వివరించారు. మైనింగ్ అనుమతులు లేకున్నా అధికారం అండతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు



చేస్తున్నారన్నారు. మైనింగ్ ప్రాంతంలో పరిశీలనకు అడ్డంకులు కల్పిస్తున్నారని అనుమతులు ఉంటే చూపాలని కోరారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి ఉన్నారు.

## అంచనాల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్‌రావు ఆద్వర్యంలో



నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యుడైన ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో నియోజకవర్గాల్లో ఎస్‌సి,ఎస్‌టి కాలనీల్లో కేటాయించిన నిధులు జరిగిన పనులపై అధికారులు పూర్తి వివరాలు అందచేయాలని కోరినట్లు తెలిపారు. అదే విధంగా రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ఎంఎల్ఏ పేర్కొన్నారు. ఎ్సౌ ఉప వర్గీకరణకు క్యాబినేట్ ఆమోదం తెలపడంతో త్వరలో వెలువడనున్న డిఎస్‌సీ నోటిఫికేషన్‌తోనే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దీంతోపాటు ఇతర గ్రూప్-1,2, 3లలో కూడ రిజర్వేషన్లు అమలు అయ్యేలా ఉత్తర్వులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 16(4)తో ఎస్‌సి,, ఎస్‌టిలకు సమాన అవకాశాలు వస్తాయన్నారు.

## పోషణ్ పక్వాడ్‌పై అవగాహన ర్యాలీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం తిప్పగుంటపాళెం గ్రామంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్ర ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యవంతమైన చిన్నారుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



నావర్‌వైజర్ రేణుకమ్మ, గర్భవతులు, బాలింతలు, ఆంగన్‌వాడి కార్యకర్త లక్ష్మీ ప్రభావతి, సహాయంకురాలు. పెంచలమ్మ సులోచనమ్మ, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వీకేఆర్‌వై కాలనీ అక్రమ కట్టడాలలో ఎమ్మెల్యే హస్తం..?

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు చెప్పుకొస్తున్నారు. దాంతో రెవెన్యూ అధికారులు 'ఎమ్మెల్యే ఆజ్ఞలకు సలాం' అంటున్నట్లు సమాచారం. కాగా రెవిన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణిపై గ్రామస్తులు వాపోతున్నారు.స్థానిక ఎమ్మెల్యే , అధికారులు లోపాయకారంగా వ్యవహరించడం కారణంగా ప్రభుత్వ భూములకు రక్షణ కరువై, కబ్జాదారులకు లాభదాయ వ్యాపారంగా మారిందని గ్రామస్తులు మండిపడుతున్న పరిస్థితి ఉంది. వికెఆర్ వై కాలనీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ చేపట్టి, ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించే విధంగా జిల్లా కలెక్టర్



స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు 16వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రాక

(మొదటిపేజీ తరువాయి)

అర్బన్ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైతారని, సాయంత్రం 4 గం.ల నుండి 4.45 గం.ల వరకు వాణిజ్య,పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలిపారు. అనంతరం తాజ్ హెూటల్ చేరుకుని స్వల్ప విశ్రాంతి అనంతరం తిరుమలకు బయల్దేరి రాత్రి 7.30 గ.లకు అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం 18 వ తేదీన ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం ఉదయం 5.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లి అక్కడ అల్పాహారం అనంతరం 9గం.లకు ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జెసి శుభం బన్సల్‌తో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న విమానాశ్రయానికి చేరుకునే 16వ ఆర్థిక కమిషన్ చైర్మన్‌కి, సభ్యులు, డెలిగేట్స్‌కు రిసీవింగ్, ప్రోటోకాల్ అంశాలను జాగ్రత్తగా విధులు కేటాయించబడిన అధికారులు చేపట్టాలని సూచించారు. లైజన్ అధికారులు వారి సంబంధిత కమిషన్ సభ్యులతో ముందస్తుగా మాట్లాడి వాహనాలు, వసతి తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. మీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. వివిధ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా రానున్నారని సంబంధిత అధికారులందరూ అన్ని ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

# క్రిస్ సిటీ వద్ద భూ నిర్వాసితులు ఆందోళన

### పోలీసుల లాఠీ చార్జ్... సాగులేని వారికి పరిహారం లేదు

**గూడూరు, మేజర్‌న్యూస్:** కృష్ణపట్నం పోర్ట్ సిటీ భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీకి అవకాశం లేదని అధికారులు ఖరాఖండీగా పేర్కొనడం ఆ ప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొంది. బుధవార మధ్యా హ్నం తమ్మినపట్నం గ్రామం వద్ద క్రిస్ సిటీకి భూములు కోల్పోతున్న బాధితులు పనులు అడ్డగించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెల కొంది. పరిహారం ఇవ్వకుండానే పనులు చేస్తుండడంతో భూములు కోల్పోతున్న బాదితులు పనులను అడ్డుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ భూములు సాగు చేసుకుంటున్నామన్నారు. తహసిల్దార్ శ్రీనివారావు, పోలీసు అధికారులు గ్రామస్తులకు సర్దిచెప్ఇనా ఫలితం లేక పోయింది. దీనిపై గ్రామస్తులు మాత్రం అధికారులు భూములు సాగులో లేవంటూ తమకు పరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా ప్రస్తుతం సాగు చేయకున్నా గతంలో తాము ఆ భూముల్లో వేసిన జీడి మామిడి, తాటి చెట్లు ఇప్పటికీ ఉన్నాయని పేర్కొంటున్నారు. అయితే అధికారులు వాటిని పరిగణలోకి తీసుకోకుండా ఇపుడు సాగుచేస్తున్న వారికే పరిహారం అంటూ తమకు మొండి చేయి చూపడం అన్యాయమని వాపోతున్నారు. ఈ భూములు



కూడ పోతే తమ బ్రతుకు దెరువు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బాధితుల ఆందోళనను పట్టించుకోని అధికారులు ఇప్పటికే పరిహారం చెల్లింపులకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఏమి చేయలేమని చేతులెత్తేసినట్లు తెల్సింది. దీంతో ఆందోళన సద్దుమణగ పోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అక్కడ గుమి కూడిన ప్రజల్లో కొందరిని పోలీసు వామనాల్లో ఎక్కించడంతో ఒక్కసారిగా అలజడి నెలకొంది. ప్రజల ఆందోళన తీవ్ర తరం అవుతుందన్న భావించిన పోలీసులు గుమి కూడిన ప్రజలను చెదరగొట్టి ఆ ప్రాంతంలోకి ఎవరూ ప్రవేశించకుండా రహదారి మూసి వేశారు. క్రిస్ సిటీ భూముల్లోకి ఎవరూ ప్రవేశించరాదని అలా వస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు గ్రామస్తులను హెచ్చరించారు.

## శాంతిభద్రతల పరిరక్షణ ప్రథమ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సందర్శించారు. సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నియంత్రణ వ్యవస్థ, ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థ, అలాగే ఎమర్జెన్సీ రెస్పాన్స్ మెకానిజం వంటి అంశాలను పరిశీలించారు. సెంటర్ నెట్‌వర్క్‌కు అనుసంధానించబడిన నగరంలోని ముఖ్య కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను లైవ్‌గా పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు బాలికల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్‌లో అత్యవసర సమయంలో ఎస్ ఓ ఎస్ సంకేతం ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే కంట్రోల్ సెంటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శక్తి యాప్‌లో అందించే ఎస్ ఓ ఎస్ సంకేతం, మహిళలు మరియు బాలికలకు రక్షణ కవచంగా పరిగణించవచ్చు. ఎస్ ఓ ఎస్ సంకేతం అందగానే, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం చేరి, మహిళలు లేదా బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. డయల్ 112 విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ , ఇది ప్రజలకు అత్యవసర పోలీసు, వైద్య, అగ్నిమాపక సేవలను అందించే అత్యంత కీలకమైన నంబర్ అని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది, డయల్ 112 సిబ్బంది, గస్తీ వాహన సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాల్ కూడా ఒక ప్రాణాంతక పరిస్థితిని సూచించవచ్చని చెప్పారు. అందుకే, కాల్ వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించడం అత్యంత అవసరం. స్పందన సమయాన్ని తగ్గించి, బాధితులకు తక్షణ సహాయం అందించడం, నేరాలను అరికట్టడం, ప్రజలలో భద్రత పట్ల నమ్మకం పెంచడం అనేది ముఖ్యమైన లక్ష్యం. ప్రతి క్షణం విలువైనదిగా భావించి, 112 కాల్‌లకు సరైన సమాధానం ఇవ్వడం, పెట్రోలింగ్ వాహనాలు వేగంగా సంఘటన స్థలానికి చేరుకోవడం, పోలీసుల బాధ్యతని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఎస్ఐ సహదేవి, కమ్యూనికేషన్ ఎస్ఐ భరత్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో వన్ మ్యాన్ కమిటీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని వన్ మ్యాన్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఈనెల 20న మండలంలోని గానుచింత గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఐక్య దళిత వేదిక నాయకులు బండపల్లి సుభాష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రొంపిచెర్ల మండలంలోని గానుగ చింత గ్రామపంచాయతీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నా మన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై శ్రీకాళహస్తి ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహిచారు. శ్రీకాళహస్తి చెంచులక్ష్మి కాలనీ. రైల్వే స్టేషన్ వద్ద అగ్నిమాపక అధికారి పి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది విన్యాసాలు చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఉపయోగించాల్సిన పరికరాలు, అవలంబించవలసిన పద్ధతులను కాలనీవాసులకు తెలియజేశారు. ప్రజలు అవగాహన కల్పించారు. మంటలను అదుపు చేసే విన్యాసాలు ప్రదర్శించి అగ్ని ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలియజేసే కరపత్రాలను అందజేశారు.



## ప్రతి పంచాయతీల్లో స్వచ్ఛతను పాటించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలంలో ప్రతి పంచాయతీల్లో స్వచ్ఛతను పాటించాలని వెదురు ఎంపీడీవో పురుషోత్తం సూచించారు.స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దే భాగంలో 15రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్.పురుషోత్తం అన్నారు. మండలంలో బుధవారం వెదురుకుప్పం, సి ఆర్ కండ్రిగ గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు ను ఎంపీడీవో తనిఖీ చేశారు గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తకుప్పలను తొలగింపజేశారు.ఈ క్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టి స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను కోరారు. పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

### టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంపై మాజీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానంటూ టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్ పత్రికా ముఖంగా సవాలు విసిరారు. బుధవారం కుప్పం పట్టణంలో టిడిపి కార్యాలయం నందు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం,టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై రాష్ట్రంలో ఆరోపణలు చేయడానికి అవకాశం లేకపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుని వైసిపి ప్రభుత్వం రాజకీయం చేస్తోందంటూ ఆరోపించారు. వయసు మీరిన, అనారోగ్యంతో బాధపడుతున్న గోవులు మరణించడం సర్వసాధారణమని, వాటిని రాజకీయం చేయడం సబబు కాదన్నారు. మాజీ టిటిడి బోర్డు అధ్యక్షులు టీటీడీపై చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్ సవాలు విసిరారు.




# వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి కెవి ప్రసాద్

### అంకితభావం, క్రమశిక్షణే స్ఫూర్తి
### ఉద్యోగ విరమణ సందర్భంగా పలువురు సన్మానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి, విధి నిర్వహణలో ఆయన కనబరిచిన క్రమశిక్షణ,అంకిత భావం ఇతర ఉద్యోగులకు స్ఫూర్తి అని పలువురు కొనియాడారు. విద్యాశాఖలో బాధ్యతాయుతంగా పనిచేసి పదవివిరమణ చేసిన చిట్టమూరు ఎంఈఓ-2 కరణం వెంకటేశ్వర ప్రసాద్‌ను బుధవారం గణపర్తి మార్కండేయనాయుడు ఉన్నత పాఠశాల ఆవరణంలో సన్మానించారు. అంకితభావంతో విశిష్ట సేవలు అందించి, అందరి మన్ననలందు కున్న కెవి ప్రసాద్ సేవలను గూర్చి పలువురు కొనియాడారు. సమాజ దేవాలయంలో, పాఠశాల ఉద్యాన వనంలో 4దశాబ్దాల సుదీర్ఘ ఉపాధ్యాయ, విద్యాశాఖల ప్రయాణంలో ఎన్నో విద్యాకుసుమాలను విరియించి వారి ఉన్నతికి ఉత్తమ బాటలు వేశారన్నారు.పిలుపులో ఆప్యాయత, పెదవులపై చెరగని చిరునవ్వు ఆభరణాలుగా మలచుకున్న ఆయన తోటి సిబ్బంది, ఉపాధ్యాయులతో స్నేహపూర్వక సత్సంబం ధాలను కొనసాగించి, రాణించి మౌనమునిగా ప్రశంసలందుకుని మార్గదర్శకులుగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, వైసిపి సీనియర్ నాయకులు దువ్వూరు శేషురెడ్డి, తేదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, నాయుడు పేట, కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, సూళ్లూరుపేట మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పలువురు పెద్ద ఎత్తున పాల్గొని కెవి ప్రసాద్ దంపతులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. జీవితకాలం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.





## ముత్యాలమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ముత్యాలమ్మ తల్లి జాతర శుభసందర్భంగా అమ్మవారిని మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముత్యాలమ్మ తల్లి చల్లని దీవెనలు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మూర్తి, కంట ఉదయ్ కుమార్, పట్టణ యువత ప్రెసిడెంట్ శ్రీవారి సురేష్, మాజీ బోర్డు మెంబర్ మున్నా రాయల్, గణేష్, మురళి యాదవ్, కిరణ్,అట్ల రమేష్, మొద్దు ముడి రవి,కామి వెంకటేశ్వర్లు,జీవీకే రెడ్డి,స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, యాకూబ్, సతీష్, సూరి, దినేష్, సురేష్, గోవర్ధన్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో కేంద్ర సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర యువత, క్రీడా వ్యవహారాల సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



# గర్భవతులకు పౌష్టికాహారం అవగాహన

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో పానాటూరు గ్రామపంచాయతీ నందు సిడిపిఓ శ్యామ సుగుణ కుమారి ఆదేశాల మేరకు పోషణ పక్వాడ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శ్యామ సుగుణ కుమారి, పానాటూరు సర్పంచ్ పల్లవి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అంగన్వాడి కేందఅంగన్వాడి సూపర్‌వైజర్ స్వర్ణలత దేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ నిర్వహించారు. స్వర్ణలత దేవి మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషణ అభయాల్లో భాగమై ఆరోగ్య పోషణ బలవర్ధమైన ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు పోషకాహార స్థితిలో పెరుగుదల సాధించడం ప్రధానమంత్రి పోషణ అభియాన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుండి మహిళా శిశు వృద్ధి మంత్రిత్వ శాఖ పోర్షన్ పదార్థాలను జరుపుతుందన్నారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందించేటట్లు చూపించారు. ఆరు సంవత్సరాల లోపల పిల్లలను బరువు ఎత్తు వారి స్థితి సాధారణ స్థితికి వచ్చేటట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేశారు. గర్భం నిర్ధారణమైన వెంటనే పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పంతులుగా జన్మిస్తారని గర్భవతుల కు సూచించారు. సర్పంచ్ మధుసూదన్ రెడ్డిమాట్లాడుతూ బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల నుండే వరకు సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింత లు తీసుకుని జాగ్రత్తల గురించి వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. పౌష్టికాహారంలో పోషణ విలువలను పెంపొందిం చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈనెల అంగన్వాడి కేంద్రాల వద్ద పెరుగుదల బిడ్డలను ఎత్తు,మరియు బరువులను, పరీక్షించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వర్లతాదేవి, అంగన్వాడి టీచర్ భారతి వసుంధర, రాజేశ్వరి సచివాలయ సిబ్బందిఆశా వర్కర్లు, హెల్పర్, గర్భవతులు పాల్గొన్నారు.



# వైకాపా మైనారిటీలపై కపట ప్రేమ చూపిస్తోంది

## – చిత్తూరు జిల్లా టీడీపీ ముస్లిం నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వైకాపా మైనారిటీలపై కపట ప్రేమ చూపుతోందని చిత్తూరు జిల్లా టిడిపి మైనారిటీ నాయకులు తెలిపారు. బుధవారం చిత్తూరు జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ముస్లిం నాయకులు మాట్లాడుతూ వైకాపా పార్టీ అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో మైనారిటీలకు చేసింది ఏమీ లేదని, పేరుకు నిధులు లేని కార్పొరేషన్లను ఏర్పాటు చేసి సంక్షేమాలు అందిస్తామని మోసం చేశారన్నారు. రాజ్యసభలో వక్ఫ్ బోర్డు బిల్లుకు ఆమోదం తెలిపి, ప్రజలను మభ్య పెట్టడానికి నిరసనలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 9 నెలల కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమం కోసం 5,434 కోట్ల రూపాయలను అందించారన్నారు. మైనారిటీల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ మీడియా సమావేశంలో మైనారిటీ నాయకులు ఫిరోజ్, జాఫర్, అత్తు, గౌస్ బాకష్, అన్సర్, అబుల్,చాన్ బాషా, సిరాజ్, అన్సర్, జిలానీ, మహబూబ్ బాషా,అబ్బాస్, అత్తూ, సుల్తాన్, మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.




# సుప్రీంకోర్ట్ లో వైసీపీ పిటిషన్ ఓ డ్రామా

## – రాష్ట్ర బిజెపి నాయకులు అయుబ్ ఖాన్



**పుంగనూరు, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా వైసీపీ పిటిషన్ ఒక డ్రామా అని రాష్ట్ర బీజేపీ నాయకులు అయూబ్ ఖాన్ బుధవారం విమర్శించారు వక్ఫ్ బిల్లుపై ముఖ్యమంత్రిచంద్రబాబు సవరణలను ముస్లిం సమాజం అభినందిస్తున్నదని పార్లమెంటులో జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు ద్రోహం చేశాడని వైసీపీ ఎంపీలు బిల్లుకు మద్దతుగా ఓటు వేసి బయట మాత్రం బిల్లును ప్రతిపాదించిన పార్లిమెంట్ సాక్షిగా రాజ్యసభలో వ్యతిరేకించి నట్లు కబుర్లు చెబుతున్నారన్నారు.

# కరుణాకర్ రెడ్డి నువ్వు నాస్తికుడివి

## మీరు తిరుమల తిరుపతి దేవస్థానం గురించి మాట్లాడే అర్హత లేదు

### – ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకుడు. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి పై తీవ్రమైన హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకుడు కరుణాకర్ రెడ్డి వాస్తవాలు గ్రహించి మసులు కోవాలని. తిరుమల వెంకన్నపై అసత్యాలు ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. తిరుమలలో గోవులు చనిపోవడం మీరు స్వయంగా వెళ్లి చూశారా అని హెచ్చరించారు. అభివృద్ధి పదంలో ముందుకు పోయే చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ పై అసత్యాలు ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. తొట్టంబేడు సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతిపై రాష్ట్ర మంత్రులతో చర్చించడం జరిగిందని వారు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో లంచం అడిగితే సస్పెండ్ చేసి జైలుకు పంపు తనని హెచ్చరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల కుటుంబ సభ్యులు పేర్లు చెప్పి కబ్జాలు చేస్తే సహించ బోమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ సతీమణి తిరుమల శ్రీవారికి డిక్లరేషన్ ఇచ్చి దర్శనం చేసుకున్నారని. వైయస్సార్ పార్టీ నాయకులు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ రోజైనా సతీమణితో తిరుమల దర్శనం వెళ్లి డిక్లరేషన్ ఇచ్చారా అని హెచ్చరించారు. శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ నాయకులు కబ్జాలపై తొందరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుపతి గంగమ్మ జాతరపై కలెక్టర్ సమీక్ష



**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుకునే తిరుపతి గ్రామ దేవత అయిన తాతయ్యగుంట గంగమ్మ జాతర అంశంపై స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర నిర్వహణ తీసుకోవలసిన తగు చర్యల పై తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య.

# ప్రజా ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం "ప్రజాదర్బార్ లో" బుధవారం "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం" నిర్వహించారు. నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 72 ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి సమస్యపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ లోకేశ్వరీ, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### నటుడు సప్తగిరి ప్రసాద్‌కు పరామర్శ

చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్: సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరామర్శించారు. సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ ఇటీవల మృతి చెందారు. తిరుపతిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం జరిగిన కర్మక్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.





# ఎస్ఆర్ పురం నా సొంత మండలం..అభివృద్ధియే నా ధ్యేయం

## - ప్రభుత్వ విప్ థామస్

**ఎస్ఆర్ పురం, మేజర్న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం 52 కనికాపురంలో నూతనంగా నిర్మించిన బి టి రోడ్ను ప్రభుత్వ విప్పు జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా బుధవారం కోలాటం, బ్యాండ్ మేళాలతో, క్రేన్ ద్వారా పెద్ద గజమాలతో ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ కు నిరంజన్ రెడ్డి స్వాగతం పలికారు. పండగ వాతావరణం నెలకొంది అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలం తన సొంత మం దలం అని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు తర్వాత 52 కనికాపురంలో 74 లక్షలతో నూతనంగా నిర్మించిన 52 కనికాపురం బిటి రోడ్డును ప్రారంభించారు. అనంతరం గత 40 సంవత్సరాలుగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అందుకే ఈ బీటీ రోడ్డును ప్రారంభించామనిని అన్నారు. అలాగే జిల్లాలోని ఎక్కువ నిధులతో ప్రజల సౌకర్యం కోసం సిసి రోడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం దాదాపు గంటసేపు పరిసరాల ప్రాంతాల వారి సమస్యలను విని పరిష్కార మార్గం చూపారు. జంగాలపల్లి తిరుపతి బస్సు సర్వీస్ ప్రతిరోజు ఉదయం సాయంత్రం రావాలని స్థానికులు కోరడంతో పుత్తూరు డిపో డిఎం తో ఫోన్ ద్వారా మాట్లాడించి పరిష్కార మార్గం ఏర్పాటు చేశారు ముస్లింల వివాహం కోసం షాది మహల్ మంజూరు చేయాలని ముస్లిం మహిళలు సోదరులు కోరడంతో కలెక్టర్ తో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా రోడ్డు వెడల్పు చేయాలని మహిళలు కోరడంతో వెంటనే స్పందించి ఆ రోడ్డును కూడా సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, గంధమనేని రాజశేఖర్ నాయుడు, గుండయ్య, నిరంజన్ రెడ్డి, కుమార్, హేమాద్రి యాదవ్, కె యం రవి,నాగరాజు ,తహసిల్దార్ లోకనాథ పిల్లై ఎంపీడీవో మోహన్ మురళి, కార్వేటి నగర్ సిఐ హనుమంతప్ప ఎస్సై సుమన్ మండల స్థాయి అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ మినిస్టర్ రక్ష నిఖిల్ ఖాడ్సేను కలిసిన శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎన్ ఎస్ ఎస్ బృందం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ యూనియన్ మినిస్టర్ రక్ష నిఖిల్ ఖాడ్సే బుదవారం తిరుపతికి విచ్చేశారు.ఈ సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య లలిత కుమారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. యువశ్రీ, విద్యార్థి వాలంటీర్స్ తిరుపతి విమానాశ్రయంలో వారిని కలిసి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. మంత్రి విద్యార్థులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా జరుగుతున్న ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు.



## వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి



**పలమనేరు, మేజర్ న్యూస్:** వీ.ఆర్.ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చొరవ చూపాలని వీఆర్‌ఏల సంఘం నాయకులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీఆర్‌ఏల పై నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలు, ఇసుక,రైస్ మిల్లుల వద్ద డ్యూటీలు వెంటనే నిలిపివేయాలని కోరారు. తెలంగాణలో ఇస్తున్నట్లు వీఆర్‌ఏలు అందరికీ పేస్ కేల్ జీతాలు చెల్లించాలని, డీఏను జీవితంలో కలపాలన్నారు. గతంలో వైసిపి పాలనలో రికవరీ చేసిన డి ఏ నగదును తిరిగి చెల్లించాలని ఇంటర్మీడియట్ విద్యా అర్హతల ఆధారంగా ప్రమోషన్లు అమలు చేయాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వీ.ఆర్.ఏల సంఘ నాయకులుతో పాటు, కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నందు నగరి రూరల్ మండలం చెందిన నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా తదుపరి మాజీ మంత్రి రోజా వైఎస్ఆర్సిపి పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీలో మెంబర్గా నియమించిన శుభ సందర్భంగా నగరి రూరల్ మండలం నాయకులందరూ మర్యాదపూర్వకంగా ఆమె నివాసం నందు శాలువా, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి మాజీ మంత్రి కొత్తగా నియమించిన పార్టీ కమిటీ మెంబర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కందుకూరికి ఘన నివాళి




**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పైనేని తులసినాథం నాయుడు మాట్లాడుతూ వీరేశలింగం పంతులు తెలుగు పునరుద్జీవన ఉద్యమ పితామహుడిగా కీర్తి గడించారని, స్త్రీ విద్య,వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించిన సంఘసంస్కర్త అని అన్నారు.ఆంధ్రదేశంలో బ్రహ్మ సమాజాన్ని హితకారిణి సమాజాన్ని స్థాపించారన్నారు. రాజశేఖర చరిత్రము, ఆంధ్ర కవులచరిత్ర,సత్యదేశా పూర్వయాత్రలు, సత్య హరిశ్చంద్ర లాంటి రచనలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప ఆనందబాబు సీతారామయ్య ఎల్లంపల్లి నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన  ట్రాక్టర్ స్వాధీనం



**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** మండలంలోని చిందేపల్లి గ్రామ సమీపంలో గల ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో కాలనిలో స్టీల్ 8 ఎంఎం కమ్మిలు దొంగతనం జరిగింది. ట్రాక్టర్ ట్రక్కులలో వేసుకొని పోవడానికి ప్రయత్నించగా సూపర్వైజర్. వాచ్మెన్ గట్టిగా కేకలు వేయగా ట్రైలర్‌తో సహా లోడుతో వదిలి చీకటిలో పారిపోయారు. ట్రైలర్ నెంబరు లేదని ట్రైలర్ గురించి విచారించగా చింతల పాలెం గ్రామానికి సంబంధించిన బాలాజీ గుర్తించిపై కమ్మిలను బాలాజీ కొంతమంది వచ్చి దొంగతనంగా తీసుకుని వెళ్లడానికి ప్రయత్నం చేసినారని ఈ విషయంగా సదరు హౌసింగ్ కాలనీ ఏఈటి. కనక సత్య సాయి కుమార్  ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసామని, సదరు దొంగతనం ఉపయోగించిన ట్రైలర్ ను ఏర్పేడు పోలీసు వారు స్వాధీనం చేసుకుని సదరు ట్రైలర్‌ను కోర్టుకు హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు.  ముద్దాయిలను త్వరలో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరుస్తాము ఏర్పేడు పోలీస్ స్టేషన్ సిఐ జయచంద్ర తెలిపారు.

## గంగ జాతరలో సామాజిక సేవలు ప్రశంసనీయం : చల్లా బాబు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి నడివీధి గంగ జాతరలో యువతీ యువకులు నిర్వహిస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి బాబు అన్నారు. తల్లి కోరిక మేరకు ఆమె మరణించిన తర్వాత సైతం ఆపకుండా ప్రతి గంగ జాతరకు తన ఇంటిపేరు భోజనాలను సార్థకం చేసుకున్న భోజనాల రెడ్డి ప్రసాద్ జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని చల్లా బాబు ప్రారంభించారు. అదేవిధంగా పలుచోట్ల మజ్జిగ పంపిణీ చేశారు. యువతీ యువకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం శుభ సూచకమన్నారు. అనంతరం నడివీధి గంగమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రదీప్ రాజు, పత్తి రాజు, కార్తీక్, ప్రహ్లాద, విద్యాసాగర్, లీలా కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో 2025- 26 విద్యాసంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభం



**పలమనేరు, మేజర్ న్యూస్:** 2024 –25 విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరినందున మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు పి.లీలారాణి, బలసుందరం, పట్టణంలో ఉన్న ఎంపీపీఎస్ గుండుబావి పాఠశాలలోని వార్షికోత్సవ కార్యక్రమానికి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలను సాధించాలని చదువుతోపాటు క్రీడలు సాంస్కృతి రంగాలలో మంచి ప్రతిభ ఉండాలని మరీ ముఖ్యంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ పాఠశాల 1 నుండి 5 వరకు ప్రాథమికొన్నత పాఠశాలలో 1 నుండి 8 వరకు ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 వరకు అడ్మిషన్లు ప్రారంభమైంది. విద్యార్థులకు మంచి చదువుతోపాటు క్రమశిక్షణ ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్, భూట్లు మెనూ ప్రకారంగా మధ్యాహ్నం భోజనం రాగి జావా చికిన్ కోడిగుడ్లు అన్ని వసతులతో ఫాన్స్,డెస్కులు,మినరల్ వాటర్ సిస్టం,ఆధునిక లబోరేటరీ ఆధునిక టీచింగ్ ఎల్ ఈ పి ఫ్యానల్స్,టీవీలు,శుభ్రమైన మరుగుదొడ్లు పాఠశాల పరిసరాలను శుభ్రపరచడానికి స్వీపేర్స్ మంచి క్లాస్ రూమ్ ఇన్ఫ్రాస్ట్రేక్చర్, ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన విద్య నైపుణ్యంతో కూడిన ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి నాణ్యమైన విద్యను మీ పిల్లలకు అందేలా చూడాలని సూచించారు . విద్యా క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమారాణి, లక్ష్మీనారాయణ, భాస్కర్,సి.ఆర్.పి, ఏ.కే.ఎస్ .హరిబాబు, పాఠశాల చైర్పర్సన్, కమిటీ మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెల.. వెలుగును చూపించి పంపడమే మా ధ్యేయం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 23 బ్రాంచ్ లతో ప్రజల మన్ననలు పొందుతున్న అమెరికన్ లేజర్, ఐ. ఆసుపత్రిని ఈ నెల 18 తేదిన అందరికి అందుబాటులో ఉండే విధంగా అతి పెద్ద ఆసుప్రత్రిని ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ డైరక్టర్ మోదుగుల పార్ధ సారిధి బుదవారం ఏర్పాటు చేసిన విలేకర్ల




సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మోదుగుల అరుణ, మాట్లాడుతూ మేము పుట్టి పెరిగిన సూళ్లూరుపేట లో అత్యాధునిక చికిత్సల కోసం నెల్లూరు, చెన్నై.వంటి దూర ప్రాంతాలకు పోవలసిన అవసరం లేదని అన్నారు. ప్రపంచ స్థాయి సాంకేతిక అమెరికన్ టెక్నాలజీతో నడిచే ఈ ఆస్పిటల్ సామాన్య ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2 నెలలు ఉచితంగా కంటి పరిక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఆరోగ్య, ఇన్స్యూరెన్స్, పై కూడ వైద్య సేవలు అందించ నిన్నిట్లు తెలిపారు. మా ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేసి వెన్నెల, వెలుగు ను చూపించి పంపడమే మా ధ్యేయం అ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలో చదువు తున్న విద్యార్థుకు కంటే పరిక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్దులకు మందులు, అద్దాలు, పంపిణి చేయడం జరుగు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఇ.ఓ. డాక్టర్ రమేష్, విజయ కుమా ర్, తది తీరులు పాల్గొన్నారు.

## మనమిత్ర యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించండి



**పెద్దపంజాణి,మేజర్‌న్యూస్:** మనమిత్ర ఆప్‌పై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని ఎంపీడీవో బాలాజీ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఈ మేరకు ఆయన సూచనలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర యాప్ ద్వారా అందజేస్తున్న సర్వీస్ ల గురించి ప్రజలందరికీ అవగాహన కలుగ చేసేందుకు అందరూ సచివాలయ ఉద్యోగస్తులు ప్రత్యేకంగా తయారు చేసిన కరపత్రాన్ని తప్పనిసరిగా గృహస్థులకు అందజేసి వారికి అంతర్జాలంలో సర్వీస్ లను వాట్సాప్ ద్వారా పొందే విధానం పట్ల అవగాహన కలుగచేయాలని ఆయన సూచించారు. మనమిత్ర యాప్ పై ఆన్లైన్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం నుండి ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి భాస్కర్ నిర్వహించారు.

## మారియమ్మ కుంభాభిషేకంలో పాల్గొన్న  ఎమ్మెల్యే గురజాల



**గుడిపాల, మేజర్ న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బుధవారం ఉదయం గుడిపాల మండలం గొల్లమడుగు పంచాయతీ చింత గుంటూరు గ్రామంలోని శ్రీమరియమ్మ దేవస్థానం మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు.  ఎమ్మెల్యే గురజాలజగన్మోహన్ నాయుడు గ్రామస్తులు పూర్ణకుంభ. పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులతో ఆలయ అభివృద్ధి కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఫుట్ వేర్ అసోసియేషన్ సభ్యులు వినతి



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి పలువురు వినతి పత్రాలను సమర్పించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు బాధితులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని కలిసి విన్నవించారు. తొలుత పలమనేరు ఫుట్ వేర్ అసోసియేషన్ సభ్యులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పట్టణం నందు మొత్తం 42 దుకాణాలు ఉన్నాయని అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారుల వల్ల తమ తీవ్రంగా నష్టపోతున్నామని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఫుట్ పాతులపై విక్రయాలు జరుగుతుండడంతో తామ తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. ఇప్పటికే ఆన్లైన్ బిజినెస్ ద్వారా తమ వ్యాపారాలు 50 శాతానికి పడిపోయాయని ఇతర ప్రాంతాల వారితో పూర్తిగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులతో చర్చించి పట్టణానికి దూరంగా వారు వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్పొరేషన్ రుణాలను అందించి తమను ఆదుకోవాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జగా, జాకీర్ రాఘవేంద్ర, కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని జ్ఞానాంబకండ్రిగ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి 22 తేదీవరకు మండలంలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిణి, రేవతి, గీత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వాసు తదితరులు పాల్గొన్నారు.

## టెంపో డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** అగ్ని ప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం ఉదయం ప్రకృతి అపార్ట్మెంట్ వద్ద, టెంపో స్టాండ్, గ్యాస్ ఆయిల్, ఎలక్ట్రికల్ డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక క్షేత్రాధికారి మనోగరన్ వారికి అవగాహన కల్పించడం జరిగింది. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు నివారించు పద్ధతుల గురించి అవగాహన కల్పించి వారికి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకి వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వేసవి కారణంగా లోతైన చెరువులు గుంటలు బావుల్లో ఈతకెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని కార్వేటినగర ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయితీలో ఉన్న కృష్ణాపురం రిజర్వాయర్ వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. హెచ్చరికలను ఖాతరు చేయకుండా ఆయా ప్రాంతాల్లో ఈతకి వెళితే చర్యలు తప్పు అని ఆయన హెచ్చరించారు.

## తాగునీటి వృధాను అరికట్టాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పెద్ద హరిజనవాడలో జల జీవన్ మిషన్ కింద చేపట్టినటువంటి తాగునీటి ట్యాంకును కేంద్ర బృందం అన్బుజ్వాన్ బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పరిశీలకులు మాట్లాడుతూ జల జీవన్ మెషిన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. దళితవాడలో నీటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల నాణ్యత పురోగతి పై చర్చించారు. తాగునీటి వృధా అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్సి నరేంద్ర కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ కుమార్, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, గిరీష్ కుమార్ ఏఈ గిరీష్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య పనుల తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని శంకర్రాయలపేట, శివాడి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను భాగంగా బుధవారం మండల స్థాయి అధికారులు తనిఖీ చేశారు. శంకరాయలపేట పంచాయతీలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపీడీవో బాలాజీ, శంకరాయలపేట, శివాడి గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి తనిఖీ చేశారు. అన్ని పంచాయతీలలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు జిల్లా కలెక్టర్ ఆదేశాను శారము తప్పనిసరిగా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలని పంచాయతీ విస్తరణ అధికారి గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఈ సందర్భంగా సూచించారు.

## గుడిమల్లంలో అన్నదానం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నాగభరత్, నీలిమ కుటుంబ సభ్యులు రోబో డైనర్ హొటల్, తిరుపతి వాస్తువులు వారిచే స్వామి దేవస్థానం నందు 350 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వారికి ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, కార్యనిర్వాహణాధికారి రామచంద్రారెడ్డి స్వామి దర్శనం ఏర్పాటు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద పండితులు చేత ఆశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఈవో రామచంద్ర రెడ్డి,ఆలయ పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీరు వృధా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం లోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో ఏర్పాటుచేసిన త్రాగునీటి ట్యాంకు నుండి నీరు వృధా అవుతుంది. రోజు త్రాగునీరు ట్యాంకు నుంచి వృధా అవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధాలు అధికారులు వెంటనే స్పందించి త్రాగునీటి వృధాను అరికట్టడానికి చర్యలు తీసుకోవాల్సింది.

# స్కూల్ పిల్లలతో వెళుతున్న ఆటో బోల్తా : ఇరువురికి గాయాలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారు పాలెం మండలం, కేంద్రంలోని చిత్తూర్ – పలమనేరు నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు చరణ్ డాబా సమీపంలో పాలేరు గ్రామస్తుడు షణ్ముగం ఆటోలో బంగారు పాల్యం హై స్కూల్ నుంచి, భవిత స్కూల్ నుంచి, చైతన్య స్కూల్ నుంచి పిల్లలను ఆటోలో వాళ్ల గ్రామానికి తీసుకుని వెళుతూ ఉండగా మార్గమధ్యలో బుధవారం మధ్యాహ్నం 1.10 గంటలకి ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడటంతో గాయపడ్డాడు. బాలుడు భవిత స్కూల్ నందు మూడవ తరగతి చదువుతున్నాడు. ఆటోలో ఉన్న పాలమాకులపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ కుమారుడు యువతేజ్ ఎడమ కాలు కు బలమైన రక్త గాయం అయినది. అలాగే పాలేరు గ్రామానికి చెందిన సౌమ్యశ్రీ వయస్సు 14 సంవత్సరాలు బాలిక జీవన్ బాబుకి కుడి చెవి, కాళ్లు చేతులుకు రక్త గాయం అయినది. ఇరువురిని బంగారుపాళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం చిత్తూరుకి తీసుకెళ్లడమైనది. ఈ ప్రమాదానికి కారణమైన . షణ్ముగం పై కేసు నమోదు చేయడం అయింది. ఈ కేసు బంగారు పాలెం పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శుద్ధ నీటి యంత్రాన్ని ప్రారంభించిన చల్లా బాబు



**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండలో భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో నిర్మించిన శుద్ధ నీతి యంత్రాన్ని పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి బాబు ప్రారం భించారు. బుధవారం కొండపైగల రణ భేరి గంగమ్మ ఆలయం వద్ద ఉన్న రాజగోపురం సమీపంలో విజయవాడకు చెందిన సోమినీ రెడ్డి రూ 6.50 లక్షలతో ఆలయానికి నిర్మించిన వాటర్ ప్లాంట్ ను చల్ల బాబు భక్తులకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, పతిరాజు మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో, బస్సు ఢీ.. నలుగురికి గాయాలు

నాయుడుపేట, మేజర్‌న్యూస్ : నాయుడుపేట పరిధిలోని పుదూరు వద్ద ఆటోను ప్రైవేటు బస్సు ఢీకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. శ్రీసిటీకి చెందిన ఓ ప్రైవేటు బస్సు మల్లాం వైపు వెళుతున్న క్రమంలో పుదూరు వద్ద కారును తప్పించబోయి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలు కావడంతో వారిని 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. బస్సు అతివేగంగా నడపడం ద్వారానే ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలియజేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్యాస్ ప్రమాదాలుపై అవగాహన



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని అగ్నిమాపక కేంద్ర పరిధిలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగామూడో రోజు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తన సిబ్బందితో కలిసి కుమ్మర వీధి వినాయకుడు గుడి దగ్గర మహిళలకు గ్యాస్ వినియోగించుట వాటి వల్ల వచ్చే ప్రమాదాల గురించి తెలియజేస్తూ గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదుపరి ఎవరికి సమాచారం ఇవ్వాలని అనే విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక శాఖ పుంగనూరు వారికి ఈ క్రింది నెంబర్లకు తెలియపరచాలన్నారు 08581-253101 సెల్ 8500445101 తెలియజేసిన వెంటనే స్పందించడం జరుగుతుందన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలి



ఓజిలి, మేజర్‌న్యూస్: గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని సిడిపిఓ కె.ఉమామహేశ్వరి. తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ గిరిజన కాలనీలో పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిసి సిడిపిఓ కె. ఉమామహేశ్వరి పాల్గొన్నారు. సొంతింటిని మైమరిపించేలా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. గర్భిణీలకు గాజులు, పూలు, పండ్లు, చీరెలు పంపిణీ చేశారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారుఈనెల 8వ తేదీ నుంచి 22 తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ ఆర్ సుజన, వైద్యులు డాక్టర్ డానియల్ , విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ అధికారి రోజా, అంగన్వాడీ టీచర్లు శ్యామల, పద్మ, విజయ, బంగారమ్మ, సరస్వతి, అంగనవాడి కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరిని పరామర్శించిన టిడిపి మండలాధ్యక్షుడు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ నటుడు సప్తగిరి మాతృమూర్తి చిట్టెమ్మ శుభ స్వీకరణ కార్యక్రమంలో బుధవారం టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొని సప్తగిరిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ నాయకులు సుబ్రమణ్యం, హరి నందు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్స్ వితరణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో పుట్టుకతో అంగ వైకల్యం కలిగిన వెంకటేష్ మరియు అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలోవున్న వేణు కు ఆధునిక వీల్ చైర్స్ అందించడం జరిగిందని లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ చెప్పారు. అదేవిదంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ శేఖర్ మాట్లాడుతూ 18 వేల విలువగల వీల్ చైర్స్ వితరణగా ఇచ్చిన కే సి హాస్పిటల్ డా. మంజు, డా. బాలాజీ, డా. చైతన్య వారికీ లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం తరపున ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, వెంకటస్వామి, స్థానికులు నబి, బాబు, హరి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో జింక మృతి



**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** బంగారుపాలెంలోని చెన్నై- బెంగళూరు జాతీయ రహదారి సమీపంలో నలగాంపల్లి దగ్గర రాత్రి 8 గంటల్లో రెండు జింకలు రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు ఢీకొనడంతో ఒక జింక అక్కడికక్కడ మృతిచెందగా మరో జింక ప్రమాదం నుంచి తప్పించుకుంది.

# భారీగా మొబైల్ ఫోన్లు రికవరీ

**మూడు నెలల వ్యవధిలో మొబైల్ హంట్ పోర్టల్ ద్వారా సుమారు రూ.కోటి 12 లక్షల 20 వేల విలువగల 510 మొబైల్ ఫోన్లు రికవరీ**

**మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసి, మొబైల్ హంట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్న తిరుపతి పోలీసులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ రోజుల్లో ప్రజలకు మొబైల్ చాలా ముఖ్యమైనది. మొబైల్ లో చాలా సున్నితమైన సమాచారం ఉంటుంది కాబట్టి అందరూ మొబైల్ యొక్క వాలెట్ పాస్వర్డ్‌తో పాటు ముఖ్యమైన సమాచారాన్ని ఎవరుపడితే వాళ్ళు సెల్ ఫోన్ పాస్వర్డ్ ఓపెన్ చేయకుండా చూసుకునే విధంగా మీరు పాస్వర్డ్‌ను స్ట్రాంగ్‌గా పెట్టుకోవల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది. సెల్ ఫోన్ పోయిన వెంటనే అప్లికేషన్ లేదా పోర్టల్‌లో సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సెల్ ఫోను పోగొట్టుకున్న వారి కోసం ద్వారా తిరుపతి జిల్లా పోలీసు వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అప్లికేషన్ సేవల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటివరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు 12 విడతలలో 4,275 సెల్ ఫోన్ లను రికవరీ చేసి సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు అందజేశామన్నారు. సుమారు వీటి విలువ రూ. 7,56,40,000 ప్రస్తుతం 13వ విడతలో నెల రోజుల వ్యవధిలోనే రికవరీ చేసిన 510 మొబైల్‌ఫోన్ల వాటి విలువ సుమారు రూ. 1,12,20,000 తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు వివరాలను వెల్లడించి బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ఇప్పటి వరకు ద్వారా 13 విడతలకు గాను మొత్తం రూ. 10,52,70,000 విలువగల 4,785 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. పిర్యాధు చేసిన సెల్ ఫోన్ల రికవరీ నందు తిరుపతి జిల్లా రాష్ట్రంలో ప్రథమ సస్థానంలో ఉంది. ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నా /దొంగలించబడిన పోలీస్ వారు ఏర్పాటు చేశారు. మీ యొక్క మొబైల్ నెంబర్‌ను వెంటనే ఆలస్యం చేయకుండా బ్లాక్ చేపించుకోవాలి. మీ మొబైల్ పాస్వర్డ్, పాస్వర్డులు చాల స్ట్రాంగ్ ఉండాలి. మొబైల్‌ను మిస్/ దొంగలించబడితే మీరు వెంటనే మొబైల్ హంట్ నెంబర్‌కు గాని లేక పోర్టల్‌లో మీరు కంప్లైంట్ రైజ్ చేయవలెను. బుధవారం అందజేసిన మొబైల్ ఫోన్లు ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు కేరళ, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా రికవరీ చేయడం జరిగింది. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయరాదు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనుగోలు చేయాలి. ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఆదేశాలపై తిరుపతి సైబర్ క్రైమ్ సి.ఐ. ఆర్.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పోగొట్టుకున్న మొబైల్స్‌ను రికవరీ చేసి భాదితులకు అందజేయడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ సి.ఐ ఆర్.వినోద్ కుమార్ సైబర్ క్రైమ్ సిబ్బందిని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వినోద్ కుమార్ సైబర్ క్రైమ్ సిఐ, సాదిక్ అలీ ఎస్బీ సీఐ రమణారెడ్డి ఆర్ఐ, సైబర్‌పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి జడ్జి ఎం.ఎస్. భారతి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గిరిజనుల హక్కులు చట్టాలపై గిరిజన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్.భారతి పేర్కొన్నారు. బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం, కలిజీవేడు పంచాయితీ, కె.నాశంపల్లి ఎస్టీ కాలనీలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారతఅధికారి ఎస్.మూర్తి, గ్రామ సర్పంచ్ నీలావతితో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన హక్కులు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ గిరిజనుల హక్కుల చట్టాలపై గిరిజన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజనుల హక్కులను కాపాడేందుకు వారి సంక్షేమం కోసం, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యమైన చట్టాలు పౌర హక్కుల రక్షణ చట్టం, అటవీ హక్కుల చట్టం, పంచాయతీ చట్టం గిరిజన సంక్షేమ పథకాలు రాజ్యాంగంలో పొందుపరచడమైనదన్నారు. ఈ చట్టాలు గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను రక్షించడమే లక్ష్యంన్నారు. గిరిజనులకు సంబంధించి ఏమైనా కోర్టులలో కేసులు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పిల్లల సంబంధించి పాఠశాలల్లో అనేకమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పిల్లలందరినీ బడికి పంపించి బాగా చదివించుకోవాలన్నారు. చదువుకున్నప్పుడే మీ జీవితాలు మెరుగుపడతాయని సమాజంలో మీరు కూడా గౌరవంగా జీవించడానికి చదువు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 18 నుండి 21 సంవత్సరాలు నిండిన పిల్లలకు మాత్రమే వివాహాలు చేయాలని, 18 సంవత్సరాల కంటే ముందుగా వివాహాలు జరిపిస్తే తల్లిదండ్రుల పైన, వారిని ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు చేసి రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఈ కాలనీకి సంబంధించి అందరికీ రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు ఉన్నాయా, అర్హులైన వారికి పెన్షన్ అందుతున్నాయా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా లని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కాలనిలో కొందరికి రేషన్ కార్డులు లేవని, ఈ కాలనీకి సంబంధించి బర్రెల గ్రౌండ్ లేదని,గుడికి స్థలం లేదని జడ్జి దృష్టికి తీసుకురాగా వీటికి సంబంధించి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. వీటికి సంబంధించి ఎలాంటి చర్య తీసుకున్నారన్న సమాచారాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీకి నివేదిక అందజేయాలని రెవిన్యూ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్.మూర్తి మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్టీ కాలనీకి సంబంధించి బర్రెల గ్రౌండ్ లేక ఇబ్బంది పడుతున్నారు అన్న సమస్యను ఇప్పుడే జడ్జి కి దృష్టికి తీసుకు వచ్చారని, దీనిపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి బర్రెల గ్రౌండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గిరిజన పిల్లల విద్యార్థులకు గురుకుల వసతి గృహాలు ఉన్నాయని, అక్కడ పిల్లలను చేర్పించి బాగా చదివించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఐసిడిఎస్, సూపర్వైజర్ సంధ్య విఆర్ఓ ఫాతిమా, డాక్టర్ శ్రీనివాసులు, మెడికల్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మత కీర్తిని దెబ్బతీస్తున్నారు

**ఎన్డీఏ కూటమికి అన్ని మతాలు సమానమే... ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అన్ని మతాలు సమానమేనని, కానీ హిందువుల మత కీర్తిని దెబ్బతీసే కుట్రకు మాజీ టీటీడీ చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి తెరతీసారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి హాయంలో 2021 నవంబర్లో 75 నుంచి 80 ఆవులు మృత్యువాత పడ్డాయని దీనిపై భూమన కరుణాకర్ రెడ్డి ఎందుకు స్పందించలేదన్నారు. తుమ్మలగుంట చెరువుకు మీరు చేరకుండా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన కుట్రతో తిరుపతి నగరం మునిగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. 2021 నుండి 2024 వరకు టిటిడి గోసాలలో కుళ్ళిన ధాన్యాన్ని గోవులకు అందిస్తున్నారని, గోవులకు వాడే మందులు కూడా కాలం చెల్లినవిగా విజిలెన్స్ రిపోర్టు చెబుతుందన్నారు. టీటీడీ చైర్మన్గా అప్పట్లో ఉన్న భుమన కరుణాకర్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదు సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలకు చంద్రగిరి నియోజకవర్గంలో శ్రీవారి ప్రసాదాన్ని టీటీడీకి సంబంధించిన వాహనాలలోనే తీసుకువచ్చి పంచుతుంటే ఇవేమీ కరుణాకర్ రెడ్డి కంటికి కనబడలేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో శ్రీవారి దర్శనానికి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఏనాడు డిక్లరేషన్‌పై సంతకం చేయలేదని, కానీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భార్య తన కుమారుడు ప్రమాదం నుండి బయటపడడంతో ముక్కు తీర్చుకోవడానికి వచ్చిన ఆమె డిక్లరేషన్ పై సంతకం చేసి గుండు చేయించుకొని మొక్కు తీర్చుకున్నారన్నారు. యాదవ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ గోశాలలో జరిగిన అవకతవకలపై ఇప్పటికే సమగ్ర విచారణ చేయాలని టిటిడి చైర్మన్‌కు వినతి ఇచ్చామన్నారు. కొంతమంది అధికారులు ఇంకా కరుణాకర్ రెడ్డికి సహకరిస్తున్నారని, ఏదో సంఘటన చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, పేరూరు శ్రీనివాసులు, అలిమినేని మధు, సుధాకర్ పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మే 6 తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగే తాతయ్యగుంట గంగమ్మ జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఏర్పాటపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనంకోసం వచ్చే అవకాశం ఉన్నదున ఎలాంటి అసౌకర్యం, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారికి మంచి అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీఓ నంబర్ 9 మేరకు తాతయ్యగుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుపతి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ మే 6వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

**గంగమ్మ జాతర వివరాలు...** మే 6 మంగళవారం చాటింపు, 7న బుధవారం బైరాగి వేషం, 8న గురువారం బండ వేషం, 9న శుక్రవారం తోటి వేషం, 10న శనివారం దొరవేశం, 11న ఆదివారం మాతంగి వేషం, 12న సోమవారం సున్నపు కుండలు, 13న మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, మే 14న బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు తగినట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ ఈ ఓ జయకుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి వెంకట కృష్ణా రెడ్డి, జిల్లా అగ్ని మాపక అధికారి రామయ్య, సెట్విన్ సిఈఓ మోహన్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ , విద్యుత్ శాఖ ఈ ఈ చంద్ర శేఖర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# కుప్పం ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలకు రెండు రాష్ట్ర అవార్డులు అందజేసిన విద్యామంత్రి నారా లోకేష్





**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడి స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్ 2025 పేరుతో రాష్ట్ర ఐటీ, మానవుల మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రస్థాయి టాపర్ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పథకాలు, లాప్ టాప్‌లతో పాటు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మున్ముందు వారి ఉన్నత చదువులకు ప్రభుత్వం సహాయపడుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన కుప్పం లోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో ఇంటర్ లో ఓ ఏ గ్రూపుకు చెందిన విద్యార్థిని వి సుస్మిత (976/1000) సాధించి రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు టాపర్ గా నిలిచారు. ఇదే కళాశాలకు చెందిన ఫిజియోథెరపీ గ్రూప్ కు చెందిన టి శ్రీనివాసులు (952) మార్కులు సాధించి రాష్ట్రంలోని మొదటి ర్యాంకు టాపర్ గా నిలిచారు. ఇద్దరి టాపర్లకు రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలోని కుప్పంలోని ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో రెండు ఫస్ట్ ర్యాంకులు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా, ప్రిన్సిపల్ జ్యోతి స్వరన్, ఏజీఎంఓ జగదీష్ బాబు, అధ్యాపకులు ఫక్రుద్దీన్, రిజ్వానుల్లా భాషా, షహీన్ తాజ్, అనిల్,రోజా, అర్చన తదితరులు అభినందించారు.

# శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌లో ఆర్వో ప్లాంట్ ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో తీర్చిదిద్దుతామని, దాతలు సహకారంతో ఆధునిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించి హాస్పిటల్ సిబ్బంది రోగులకు శుద్ధమైన తాగునీరు పంపిణీ చేశారు. ఏరియా హాస్పిటల్ ను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న ఎనిమిది నెలల్లో హాస్పిటల్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలు దాతల సహకారంతో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన గంగ జాతర

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కొల్లగుంట పంచాయతీ బుధవారం గంగజాతర వైభవంగా జరిగింది. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పుర వీధి లో ఊరేగించారు. అనంతరం గ్రామ హద్దుల్లో అమ్మవారిని ప్రతిష్ట చేసి గ్రామస్తులు పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు, భక్తులు విచిత్ర వేషాలతో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. రాత్రి అమ్మవారిని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై రాజ్ కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. జాతర కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఏర్పేడు మండలంలో రేషన్ బియ్యం పట్టివేత




**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం, ఆమందూరు గ్రామానికి చెందిన గొడుగు లక్ష్మి, కండెల చెంగమ్మ లు ప్రభుత్వం పేదలకు సరపరా చేసే రేషన్ బియ్యంను తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ ధరకు విక్రయించడానికి రేషన్ బియ్యం ఆటోలో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పేడు సీఐ జయచంద్ర పట్టుకోవడం జరిగింది. ఏర్పేడు మండలం, సుబ్బయ్యగుంటకు చెందిన విజయ బాబు ఆటొ సహాయంతో పాపనాయుడుపేట గ్రామం చుట్టూ ప్రక్కల గ్రామాలు నుండి సేకరించుకొని అక్రమముగా రవాణా చేస్తుండగా మూలకంద్రిగ గ్రామం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏర్పేడు పోలీస్ వారు పట్టుకొని ఆటో లో ఉన్న ముగ్గురు ముద్దాయిలని అరెస్ట్ చేసి అందులో ఉన్న సుమారు 450 కేజిలు బియ్యపు బస్తాలు. ఆటో ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడమైనదని తెలిపారు.

# ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల షో రూమ్ ప్రారంభం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం చెన్నై రోడ్డులో సాయిబాబా గుడి సమీపంలో బుధవారం అచ్యుత మోటార్స్ వారి ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాల షో రూమును జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్ చార్జి వినుత కోటా ప్రారంభించారు. అచ్యుత మోటార్స్ యజమానులు ప్రసాద్, సుజయ్ల ఆహ్వానం మేరకు వినుత కోటా ప్రారంభోత్సవానికి వెళ్లారు. వేణు మోటార్స్ కంపెనీకి చెందిన ద్విచక్ర వాహనాలను ఈ షో రూములో విక్రయిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలు వాడడం వల్ల వాతావంరణం కాలుష్యం తగ్గుతుందన్నారు. ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# నలుగురు క్రికెట్ బెట్టింగ్ రాయళ్ల అరెస్ట్

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు చిత్తూరు జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడు సాంకేతికత అభివృద్ధితో పాటు మోసపూరిత చర్యలకు దారితీసే మార్గాలు కూడా విస్తృతమవుతున్నాయి. అందులో భాగంగా, ఇటీవలి కాలంలో యువతను ప్రభావితం చేస్తున్న ఓ ప్రధాన ముప్పు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స క్రికెట్, క్రీడలు, లాటరీలు, కార్డ్ గేమ్స పేరిట నడుస్తున్న ఈ బెట్టింగ్ యాప్స కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలకు మార్గం అవుతున్నాయి. యువతను మానసికంగా, ఆర్థికంగా పాడుచేసే లేదా కొన్ని సార్లు ప్రాణాలు సైతం బలి తీసుకునే ఈ ఆన్లైన్ ఆటలపై చిత్తూరు జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో బాగంగా మంగళవారం 15 తేదీన చిత్తూరు పట్టణములోని సంతపేట ప్రాంతంలో సాయంత్రం 07:30 గంటలకు చిత్తూరు పట్టణానికి చెందిన నలుగురు యువకులు ఐపీల్ క్రికెట్ మ్యాచ్‌పై బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు 2వ పట్టణ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య సిబ్బంది నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.48,000 నగదు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడమైనది. విచారణలో బాగంగా ఎం. రాజా ను విచారించగా ఇతను అనే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ ద్వారా భారీగా డబ్బులు నష్టపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. కొన్ని రోజుల క్రితం అనే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో ఖాతా ఓపెన్ చేసి చిన్న మొత్తాలతో బెట్టింగ్‌లు పెట్టేవాడు. కొన్ని సందర్భాల్లో చిన్న లాభాలు వచ్చాయి. ఆ లాభాలను చూసి ఇంకా ఎక్కువ డబ్బులు పెట్టాలనే ఆశతో అతని భార్య బంగారు ఆభరణాలను కూడా బ్యాంకులో తాకట్టు పెట్టి బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అతనికి తెలిసిన స్నేహితుల వద్ద నుంచి కూడా లక్షల రూపాయల వరకు అప్పులు తీసుకుని వాటిని కూడా ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టి నష్టాల పాలయ్యాడు. గత వారం రోజులలోనే సుమారు ఐదు నుండి ఆరు లక్షల రూపాయల వరకు నష్టపోయానని తెలిపాడు. దీనిపై జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లు లాభాలు చూపించే మాయా జాలం మాత్రమే. ఎవరైనా బెట్టింగ్ చేయమంటూ డబ్బులు అడిగితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 లేదా చిత్తూరు పోలీస్ Whatsapp నెంబర్ 9440900005 కు సమాచారం ఇవ్వండి. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి 1930 నేషనల్ హెల్ప్‌లైన్ నంబర్ లేదా www.cybercrime.gov.in ని ఉపయోగించండి. యువత, విద్యార్థులు ఈ యాప్‌ల వలన మానసికంగా బలహీనపడడమే కాకుండా కొన్ని సార్లు ఆత్మహత్యలు చేసుకునే అవకాశమున్నందున తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎస్పీ కోరారు. ఐపీఎల్ ఆన్లైన్ చిత్తూరు టూ టౌన్ పోలీసులు ఎం.రాజా, వయస్సు 26, దొంగలభావి వీధి, సంతపేట, చిత్తూరు పట్టణము, వృత్తి: ఆటో డ్రైవర్,. ఇ.దస్తగిరి, వయస్సు 33, మురార్జీ నగర్, ఓబనపల్లి కాలనీ, చిత్తూరు పట్టణము, వృత్తి: చికెన్ షాప్ నిర్వహిస్తాడు,: కె.సర్ఫుద్దీన్, వయస్సు 27, మురార్జీ నగర్, ఓబనపల్లి కాలనీ, చిత్తూరు పట్టణము, వృత్తి: కూలి .,.ముని, వయస్సు 26, . ఇసామిల్, మురార్జీ నగర్, ఓబనపల్లి కాలనీ, చిత్తూరు పట్టణము, వృత్తి కూలి అని వివరాలు తెలిపారు.

# వైసీపీ హయాంలో గోశాల లో ఘోరాలు పాలన హస్తవ్యస్తం

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్ న్యూస్:** "మొగుడ్ని కొట్టి మొగసాలకి ఎక్కినట్లు", టీటీడీలో గత ప్రభుత్వంలో జరిగిన దారుణాలు ఎక్కడ కూటమి ప్రభుత్వం చేపట్టిన టీటీడీ సమూల ప్రక్షాళనలో బయటపడతాయనే భయంతో, ముందుగానే రోడ్డెక్కి కూటమిపై నిందలు వేస్తున్న వైసీపీ నేతల ప్రయత్నాల్లో భాగమే భూమన ఆరోపణలు వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ గోసంరక్షణ శాలల్లో జరిగిన ఘోరాలు అన్నీఇన్నీ కావు అని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. మీడియాతో మాట్లాడుతూ అప్పటి వైసిపి ప్రభుత్వం లో చనిపోయిన ఆవులు, దూడలను నిర్దాక్షణంగా చెత్తబుట్టల్లో పారేశారు. చాలాచోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ ఎత్తున అవినీతి చేసి పందికొక్కు మాదిరి బొక్కి తిన్నారు. గోవులకు నాసిరకం దాణా, కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను తీసుకున్నారు. గోవులు మరణించిన ఆ లెక్కలు బయటకు రాకుండా తొక్కి పెట్టారు, ఈ అరాచకాలకు అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథ్రెడ్డినే బాధ్యుడు...తన అక్రమాలు బయటపడతాయన్న ఉద్దేశంతో విజిలెన్సు అధికారులను గోశాలలోకి రాకుండా ఇష్టానుసారం వ్యవహరించాడు. దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో ఏప్రిల్, 2022 - జనవరి 2023 మధ్యన తిరుపతిలోని ఎస్వీ గోశాల - 27, పలమనేరు 26, కమలయ్యగారిపల్లి 7 కేవలం 10 నెలల వ్యవధిలో 60 ఆవులు, దూడలను నిర్లక్ష్యంతో పొట్టనపెట్టుకున్నారు. గత ప్రభుత్వం హయంలో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఆరోగ్యకరమైన ఆవులు సైతం, వసతులు లేమితో, సిబ్బంది నిర్లక్ష్యంతో, చికిత్స అందక ఎన్నో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఎప్పుడు తయారు చేశారు? గడువు ఎప్పటి వరకు ఉంది? అనే వివరాలు లేని నాణ్యతలోపపు దాణా విజిలెన్స్ అధికారుల కళ్ళ పడకుండా కుట్రలు చేశారు విరాళంగా వచ్చిన గోవుల రికార్డులు కూడా సరిగా నిర్వహించలేదు అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ ఏకైక ఎజెండా తిరుమల పవిత్రతను నాశనం చేయడం, హిందువుల మనోభావాలు దెబ్బతీసి సైకో ఆనందం పొందటం. టీటీడీలో గోవుల మరణాలపై వైసీపీ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. ఇది పూర్తిగా ఫేక్, ఫేక్ న్యూస్తో ప్రజల మనోభావాలను కించపరిచే ప్రయత్నం చేస్తోంది. ఈ ఫేక్ దుష్ప్రచారం వైసీపీ రాజకీయ నీచానికి చిహ్నం. విస్తుగొలిపే విజిలెన్సు నివేదిక ఏంటంటే

# ముస్లిం ఆస్తులు కబ్జా చేసి కార్పొరేట్లకి ధారాదత్తం చేసే కుట్రలో భాగమే వక్ఫ్ బోర్డు సవరణ చట్టం



**నగరి, మేజర్ న్యూస్:** నగరి సిపిఐ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నాయకులు భాష, మహమ్మద్ రఫీ అధ్యక్షతన స్థానిక షాదిమార్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య జామియా మసీదు ముతలి రఫీ బాయ్ మాజీ ముత్తలి సంసు తౌహీద్ జమాత్ నాయకులు రహమత్ అలీ పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మైనారిటీలకు, దళితులకు, క్రైస్తవులకు రక్షణ లేకుండా చేస్తూ ఆర్.ఎస్.ఎస్ మతోన్మాద ఎజెండాను బిజెపి అమలు చేయడం బాధాకరమని అన్నారు. రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించి పూర్తి అధికారం వారికి ఉండాలని అందులో రాజకీయం జోక్యం చేసుకోవడం భావ్యం కాదని వెంటనే చట్టంలో సవరణలు తేవాలని కోరారు. వైసీపీ నాయకులు రమేష్ మాట్లాడుతూ మైనారిటీలకు నష్టం కలిగించే బిల్లుకు వ్యతిరేకంగా చేయి పోరాటంలో కలిసి వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య వైసిపి నాయకులు రమేష్ రెడ్డి ముస్లిం సమాఖ్య నాయకులు ముత్తలి రఫీ బాయ్ ,మాజీ ముత్తాలి సంసు ,మహమ్మద్ రఫీ సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ భాష శేఖర్ రవి, అహ్మదా యూనిస్, స్టార్ బాయ్ సైదలి తౌహీద్ జమాత్ నాయకులు వర్షఅహ్మద్ యువజన సంఘం నాయకులు విజయ్ కుమార్ ముత్తు బాబు సురేష్ యేసయ్య చంద్ర ,పారుక్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు దొడ్డా రెడ్డి రామకృష్ణారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ దొడ్డ రెడ్డి శంకర్ రెడ్డి బిజెపి నాయకుడు గుండాల గోపీనాథ్ రెడ్డి మనోహర్ రెడ్డి చింత మునిరత్నం యాదవ్ తిరుమలరెడ్డి బృందా రాజేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు

